
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 284 | ది. 20-1-2025 | విజయవాడ | సోమవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏనుగుల దాడిలో ఉపసర్పంచ్ రాకేష్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి,జనవరి 19 (వార్తాప్రభ) :** ఏనుగుల దాడిలో చంద్రగిరి మండలం, కందులవారిపల్లె ఉపసర్పంచ్ రాకేష్ చౌదరి మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. పంటపొలాలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును తరిమే క్రమంలో ఏనుగుల దాడిలో రాకేష్ మృత్యుఒడికి చేరడం అత్యంత దురదృష్టకరమన్నారు. పార్టీ కార్యక్రమాల్లో నిత్యం చురుగ్గా పాల్గొనే పసుపు సైనికుడు రాకేష్ మృతి బాధాకరమని అన్నారు. పోరాటపటిమతో అనతికాలంలోనే గుర్తింపుపొందిన యువకెరటం రాకేష్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. రాకేష్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీఎం...అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఏ విపత్తొచ్చినా గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్

- హుదుద్, బుడమేరు వరదల సమయంలో ప్రత్యక్షంగా చూశా
- శాంతిభద్రతల రక్షణలో కేంద్ర మంత్రి అమిత్‌షా పనితీరు భేష్
- ఉగ్రవాద, నక్సల్ సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారు
- కేంద్ర సాయంతో రాష్ట్రం వెంటిలేటర్ పైనుంచి బయటపడింది
- బనకచర్లకు గోదావరి నీళ్లు తీసుకెళ్లేందుకు సాయం అందించండి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- గన్నవరంలో ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ భవనాలు ప్రారంభం

**ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షాతో కలిసి పాల్గొన్న సీఎం**





**గన్నవరం/విజయవాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** '2014లో ఉత్తరాంధ్రలో వచ్చిన హుద్‌హుద్, ఇటీవల బుడమేరు వరదల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ చేసిన సాహసోపేతమైన సేవలను ప్రత్యక్షంగా చూశాను' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కృష్ణా జిల్లా, కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ సౌత్ క్యాంపస్ భవనాలను అమిత్‌షాతో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణం ఏపీలో ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉందని, 2014లో ఆనాటి రక్షణశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ చేతుల మీదుగా ఈ ప్రాంగణానికి శంకుస్థాన చేశారని, ఎన్ఐడీఎంకు 2018లో వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారని తెలిపారు

**అమిత్‌షా పనితీరు చూస్తే అసూయ కలుగుతుంది..** 'భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్ని సార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు. అమిత్‌షాతో నేను ఎప్పుడు సమావేశమైనా వినూత్నమైన తన ఆలోచనలను పంచుకుంటారు. ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ చాలా విధ్వంసానికి గురైంది, ఎప్పటిలాగా కాకుండా వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలని నాకు సలహా ఇచ్చారు. దీనికి నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. వినూత్నంగా ఆలోచిస్తేనే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుంది. వికసిత్ భారత్ పేరుతో 2047 విజన్‌ను ప్రధాని మోదీ విడుదల చేశారు. టెక్నాలజీపైనా ఫోకస్ పెట్టడంతో పాటు గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, స్పేస్ టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ గురించి అమిత్ షా చెప్పారు. 2047 నాటికి నెంబర్ వన్ స్థానంలో మన దేశం ఉంటుంది...దీన్ని ఆపడం ఎవరి తరమూ కాదు.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్?

- రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి
- క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం చర్చలు



**హైదరాబాద్,జనవరి 19 (వార్తాప్రభ) :** సింగపూర్?లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్ లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్? రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల కు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీ శంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్ , అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

# ఆ విధ్వంసం గురించి చింతించొద్దు.. మూడింతల ప్రగతి సాధిస్తాం: అమిత్‌షా





**గన్నవరం,జనవరి 19 (వార్తాప్రభ) :** విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉంటారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారని గుర్తుచేశారు. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షా మాట్లాడారు. "ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలిసిందే. అప్పుడు జరిగిన విధ్వంసం గురించి చింతించకండి. ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయి. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తాం ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ప్రకటించాం. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తాం. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని బుట్టదాఖలు చేసింది. హడ్కో ద్వారా అమరావతికి రూ.27వేల కోట్ల సాయం అందిస్తున్నాం. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించాను. 2028లోపు ఏపీ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు పారిస్తాం. విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించాం." అని అమిత్ షా అన్నారు.

# ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇండ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం
- హౌసింగ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో
- రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 19 (వార్తాప్రభ) :** కూడు గూడు గుడ్డ ... గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అట్లాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ & క్యాలండర్ ను మంత్రి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందని అన్నారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పే దవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గారెంటీలు పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది అని దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సీనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి: భాజపా నేతలతో అమిత్‌షా



**విజయవాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** నగరంలోని నోవాటెల్ హోటల్‌లో ఏపీ భాజపా నేతలతో కేంద్రహోంమంత్రి అమిత్‌షా సమావేశం ముగిసింది. సుమారు గంటన్నరపాటు ఈ భేటీ కొనసాగింది. కీలక అంశాలపై రాష్ట్ర భాజపా నేతలకు అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయం, రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అంతర్గత విభేదాలను పక్కన పెట్టి రాష్ట్రంలో భాజపా బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. 'హైందవ శంఖారావం' సభ విజయం పట్ల పార్టీ, వీహెచ్‌పీ నేతలకు అమిత్‌షా అభినందనలు తెలిపారు. తిరుమల తొక్కిసలాట ఘటనపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై కేంద్రహోంశాఖ దృష్టిపెట్టిందని అమిత్‌షా చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నేతలు ముందుకెళ్లాలని ఆయన సూచించారు.

# ఏబిసిడివర్గీకరణకై మాదిగలు అంతిమ పోరాటానికి సిద్ధం కావాలి

- లక్ష డబ్బులు వెయ్యి గొంతులతో హైదరాబాద్ మారుమోగాలి
- మాజీ జెడ్పిటిసి ధర్మాపు వేణు, ఎమ్మార్పీఎస్ నాయకులు లింగయ్య
- తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం నా నాయకులు పంతం విజయేందర్



**దంతాలపల్లి,జనవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో దంతాలపల్లి ఎంఆర్పిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాదులో నిర్వహించే ఫిబ్రవరి 7 వెయ్యి డబ్బులు లక్ష గొంతులు కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు ముఖ్యులు ఎంఆర్పి సీనియర్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి ధర్మారపు వేణు మాట్లాడుతూ మాదిగల ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని లేకుంటే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల ప్రోగ్రాంతో మాదిగల సత్తాను చాటుతామని వివిధ పార్టీలో ఉన్న మాదిగలంతా ఐక్యం కావాలని అన్నారు ఏబిసిడి వర్గీకరణ ఇప్పుడు రాకుంటే మరెప్పుడు రాదని అన్నారు మొదటి సంతకం కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పెడతానన్న మాటను నెరవేర్చాలని అన్నారు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎస్ లింగయ్య మాదిగలు ఐక్యంగా ఉద్యమించి గ్రామ గ్రామంలో మన పిల్లల భవిష్యత్తు కోసం అత్యధికంగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మాదిగ జాతి ముద్దుబిడ్డలు నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారం వెంకన్న మండల,జిల్లా నాయకులు మిడతా పల్లి వెంకన్న మద్దిరాల వీరస్వామి ధర్మారం వెంకన్న, ఎం జగన్ అధ్యక్షత వహించగా మాది జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు పంత విజయేందర్, మండల అధికార ప్రతినిధి,సోమారపు వెంకటేశ్వర్లు, సురేందర్,కొత్తపల్లి మధు నాయకులు గుమ్మడవెల్లి పరిషయ్య, సోమారపు చంద్రశేఖర,నాగేశ్వర్, వెంకన్న రవి వెంకటేశ్వర్లు సురేష్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- వెంకయ్యనాయుడు



**విజయవాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** గిరిజనులు సంఘటితంగా ఉంటూ నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. విజయవాడ తుమ్మలపల్లిలో నిర్వహించిన గిరిజన ఆదివాసీ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. గిరిజన ఉత్పత్తులకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రధాని మోదీ అనేక పథకాలు తెస్తున్నారన్న వెంకయ్యనాయుడు వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు మార్గనిర్దేశం చేయాలన్నారు. తండాల్లో అక్షరాస్యత పెంపునకు పెద్దపీట వేయాలన్నారు. గిరిజనులు వారి స్వభాషతోపాటు తెలుగు, ఆంగ్లం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

# "వార్తప్రభ" క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఎల్బీనగర్,జనవరి 19 (వార్తాప్రభ) :** తెలుగు దినపత్రిక వార్త ప్రభ ఎల్బీనగర్ లో తాజా వార్తలతో ప్రభంజనం సృష్టించింది. ఈ సంచలన వార్తా దినపత్రిక నూతన సంవత్సరం రూపొందించిన 2025 క్యాలెండర్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎల్బీనగర్ రిపోర్టర్ విబిరుషి బృందం ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వార్తాప్రభ దినపత్రిక ప్రజలకు అద్భుతమైన వార్తలను అక్షర దోషం లేకుండా అందిస్తుందని కొనియాడారు. ఇంకా అద్భుతంగా వార్తాప్రభ పత్రిక సంచలన వార్తలతో ప్రజలకు చేరువ కావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ లీగల్ అడ్వైజర్ జగదీష్, వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్, జనరల్ సెక్రటరీ సుగుణాకర్, సభ్యులు జగన్, నగేష్, సాయిబాబు, సుబ్బారావు, దేవయ్య, భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా రాక ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ నేతలు నిరసన

● అమిత్ షా గో బ్యాక్, గో బ్యాక్ అంటూ నినాదాలు చేసిన సిపిఎం పార్టీ శ్రేణులు



మైలవరం,జనవరి 19 (వార్తాప్రభ) : కేంద్ర మంత్రి అమిత్ షా రాక ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ నేతలు, కార్యకర్తలు ఎర్ర జెండాలు చేతపట్టి మైలవరం పట్టణంలో ఆదివారం నిరసన వ్యక్తంచేశారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా గో బ్యాక్, గో బ్యాక్ అంటూ సిపిఎం పార్టీ శ్రేణులు మైలవరం బోసు బొమ్మ సెంటర్లో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ అమీషా వ్యాఖ్యలను టీడీపీ ,జనసేన, వైసీపీ నాయకులు ఖండించకపోవడం భారత రాజ్యాంగాన్ని అగౌరపరచడమేనన్నారు. బి.ఆర్ అంబేద్కర్ ని అవమానపరిచేలా కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ప్రధానమంత్రి ఈ చర్యను ఖండించక పోవడం బాధాకరమన్నారు. దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ, రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనను వారి విధానాల ను వ్యతిరేకించాలని ప్రజలను కోరారు. పార్లమెంటులో అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్, సందీపాం ఇస్సాక్, రావుల సుబ్బారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు మారేశ్వరరావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా గో బ్యాక్

● వామపక్షాల నిరసన ● రాజ్యాంగ నిర్మాత పట్ల గౌరవం లేనివారికి పాలించే హక్కు లేదు ● చంద్రబాబు, పవన్ వైఖరి మార్చుకోవాలి




కాకినాడ,జనవరి 19 (వార్తాప్రభ) : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచితంగా, అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా మన రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడైనా పర్యటించే నైతిక హక్కు లేదని వామపక్షాల నాయకులు విమర్శించారు. అమిత్ షా రాష్ట్రంలో పర్యటనకు వచ్చిన నేపథ్యంలో అమిత్ షా గో బ్యాక్ అంటూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల నిరసన లో భాగంగా ఆదివారం ఉదయం కాకినాడ ఇంద్రపాలెం వంతెన అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీ, న్యూ డెమోక్రసీ నాయకులు జె. వెంకటేశ్వర్లు, లిబరేషన్ నాయకులు గొడుగు సత్యనారాయణ లు మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదేపదే తలచుకుంటేనే మనువాదులు నిలబడలేక పోతున్నారని విమర్శించారు. రాజ్యాంగ నిబంధన ప్రకారమే అమిత్ షా కేంద్ర మంత్రి అయిన సంగతి మరిచారా అని ఎద్దేవా చేశారు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు ప్రధాని మోడీ కూడా బాధ్యత వహించాలన్నారు. రాజ్యాంగం స్థానంలో మనవాదాన్ని తీసుకొచ్చే ఆటలు ఈదేశంలో సాగవన్నారు. అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా కు చంద్రబాబు, పవన్ స్వాగతం పలకడం సమంజసంగా లేదన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా బిజెపి పాలకుల రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు గుబ్బల ఆదినారాయణ, కె. నరసింహ, లోవ, నాగేశ్వరరావు, ఎల్లారావు, సత్తిబాబు, నూకరాజు, ప్రసాద్, కన్నారావు, లిబరేషన్ నాయకులు నరసింహారావు, సిపిఎం నాయకులు కె. సత్తిరాజు, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, సిహెచ్. సతీష్, పాలిక రాజేంద్ర ప్రసాద్, అనపర్తి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన రేషన్ డీలర్ల పరీక్ష

● పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా



కాకినాడ,జనవరి 19 (వార్తాప్రభ) : జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులకు సంబంధించి ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 21 మండలాల్లో 146 రేషన్ షాపుల ఖాళీలకు గాను 709 మందికి కాకినాడ, పెద్దాపురం డివిజన్లో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో 654 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. కాకినాడ డివిజన్ కు సంబంధించి10 మండలాల్లో ఉన్న 96 ఖాళీలకు 584 అభ్యర్థులకు కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పీఆర్ జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 535 మంది పరీక్షకు హాజరైయారు.ఈ రేషన్ డీలర్ల పరీక్షను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా,కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు పరిశీలించారు. అదేవిధంగా పెద్దాపురం డివిజన్ లోని 11 మండలాల్లో 50 రేషన్ డీలర్ల ఖాళీలకు 125 మందికి పెద్దాపురం ఎంఆర్ డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 119 మంది పరీక్షకు హాజరైయారు.ఈ పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో కె.శ్రీరమణి తనిఖీ చేసి అభ్యర్థుల హాజరు వివరాలు పరిశీలించారు.

## జిల్లా స్థాయి పెయింటింగ్ పోటీలలో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ..




కృత్తివెన్ను,జనవరి 19 (వార్తాప్రభ) : ఆదివారం నాడు ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల మచిలీపట్నం నందు మచిలీపట్నం ఆర్ట్స్ అకాడమీ వారు నాలుగవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గల విద్యార్థులకు జాతీయ సమైక్యత అనే అంశంపై జిల్లా స్థాయి చిత్తూర్ లేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి బిఎస్సి శేఖర్ సింగ్, మరియు గూడూరు మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జేవిఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ సింగ్ మాట్లాడుతూ చిత్రలేఖనం పోటీలతో ఏకాగ్రత పెరుగుతుందిఅని అది విద్యార్థులు చదువుకు ఎంతో ఉపయోగపడుతుందని చిత్రలేఖనం నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన చిత్రాలను కూడా చాలా అవలీలగా గియ్యగలుగుతారని గెలుపు,ఓటముల గురించి ఆలోచించవద్దని పోటీలలో పాల్గొనడమే ఒక గెలుపు అని తెలియజేశారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో తరగతులు వారీగా బహుమతులు అందజేయడం జరిగింది. అందులో బంటుమిల్లి కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నంబూరి గీతిక ప్రియా ఎనిమిదవ తరగతి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం అజ్మీర రఘురామ మహర్షి 8వ తరగతిలో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. అంతేకాకుండా కొమ్మారెడ్డి విద్యార్థులు తోట సాయి నాగ సుమంత్ (8వ తరగతి) ప్రత్తి మహిధర్(7వ తరగతి)లకు కన్సోలేషన్ బహుమతులను సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మచిలీపట్నం డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి బిఎస్సి శేఖర్ సింగ్ చేతులమీదుగా విజేతలకు బహుమతుల ప్రధానం జరిగింది.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ ఉపాధ్యక్షులు ప్రసాద్ మరియు సెక్రెటరీ బిఎస్సి రమేష్, అకాడమీ సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మరియు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె. ఎస్.వి.జి.శోభ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలువురు తల్లిదండ్రులు అభినందించారు.

## పేకాట శిబిరం పై పోలీసులు దాడి

● పట్టుబడిన ప్రభుత్వ ఉద్యోగులు ● తొమ్మిది మంది నుంచి రూ.36,650 నగదును సీజ్ చేసి పోలీసులు

జి.కొండూరు,జనవరి 19 (వార్తాప్రభ) : పేకాట శిబిరం పై పోలీసులు దాడిచేసి వివిధ విభాగాల లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జి.కొండూరుకు చెందిన వేమిరెడ్డి నర్సిరెడ్డి, వేములకొండ కృష్ణారావు, తీయగూర పుల్లారెడ్డి, పాలగిరి బసివిరెడ్డి, పోలుకొండ చక్రవర్తి, పోతురాజు రమేష్ బాబు,గల్లా శశిభూషణరావు, తియ్యగూర వెంకటేశ్వరరెడ్డి, తేనేటి మురళి లు గ్రామ శివారులోని ఓ భనంలో పేకాట ఆడుతూ ఈ నెల 11న పోలీసులకు పట్టుబడ్డారు.వీరిలో మొదటి ఆరుగురు ప్రభుత్వ ఉద్యోగులని పట్టుబడిన తొమ్మిది మంది నుంచి రూ.36,650 నగదును సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు.

## మంత్రిగా వ్యక్తిగా ప్రత్యేకతను సంతరించుకున్న పాలడుగు : సుంకర సుభాష్ చంద్రబోస్



హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) : వ్యక్తిగా మహోన్నత శక్తిగా పాలడుగు వెంకట్రావు ఈ ప్రాంతానికి ఎనలేని సేవలందించారని జిల్లా పరిషత్ మాజీ సభ్యులు, పాలడుగు అభిమాన నాయకుడు సుంకర సుభాష్ చంద్రబోస్ అన్నారు. మాజీ మంత్రి, నూజివీడు శాసన సభ్యులు గా ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసిన పాలడుగు వెంకట్రావు 10 వ వర్ధంతి ఆదివారం బాపులపాడు మండలం వేలేరు అమ్మా నిలయం లో జరిగింది. ముందుగా పాలడుగు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సుంకర సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరు గా ఉన్న వేలేరు గ్రామంలో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నవోదయ పాఠశాలను, అమ్మా నిలయం ను తీసుకువచ్చిన ఘనత పాలడుగుదేనని అన్నారు. పాలడుగు అనేక పోరాటాలు చేసి పోరాట యోధుడు గా నిలిచారన్నారు. హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గానికి కాకుండా ప్రస్తుతం మన గ్రామాల అభివృద్ధికి మూల కారకులు పాలడుగు వెంకట్రావు అని అన్నారు. అభివృద్ధిలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. వేలేరు గ్రామ మాజీ సర్పంచ్ వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముక్కుసూటి వ్యక్తిగా పాలడుగు తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా పాలడుగు చేసిన మంచి పనులు గుర్తు చేసుకుంటూ మౌనం పాటించి ఆయన రాసిన పుస్తకాలను అభిమానులకు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇంకా అవిర్నేని రాధాకృష్ణ, వడ్లపూడి నాగేశ్వరరావు , దోనవల్లి మురళీకృష్ణ , చింతా లక్ష్మీ రాఘవన్, యనమదల కిషోర్ , కన్నిగంట్ రామమోహన్ రావు, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, గంధం నారాయణ, నందిగ%శీ% రామకృష్ణ, ముచ్చర్ల గిరిబాబు, కలపాల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సుంకర సునీత, అరిగల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు దాసాంజనేయ స్వామి దేవస్థానం కు 50,000 వేలు విరాళం



హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) : బాపులపాడు గ్రామ వాస్తవ్యులు ఆర్ కె బోర్ వేల్స్ అధినేత, లయన్ మేడికొండ రామకృష్ణ ను కలిసి బాపులపాడు శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో జనవరి 30వ తేదీ నుండి ప్రారంభమై ఫిబ్రవరి 2 వ తేదీన జరుగనున్న ధ్వజ స్తంభము, మరియు ఇతర విగ్రహముల ప్రతిష్ట గురించి తెలియపరచి ప్రతిష్టామహోత్సవమునకుజి ఆహ్వానించడమైనది. తప్పకుండా ప్రతిష్టా మహోత్సవానికి కుటుంబ సమేతంగా విచ్చేస్తామని తెలియజేశారు. వీరు వెంటనే స్పందించి 25,000 వేల రూపాయలు స్వామివారికి సమర్పించినారు. మరియు హైదరాబాదు వాస్తవ్యులు కాట్రగడ్డ బెనర్జీ దంపతులు స్వామి వారికి 25 వేల రూపాయలు సమర్పించినారు. వీరి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు మారేపల్లి నరసింహాచార్యులు అర్చనలు జరిపించి తీర్థ ప్రసాదములు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు మేడికొండ రామకృష్ణ కు ధన్యవాదములు తెలియజేశారు.

## శ్రీ చిత్తారమ్మ దేవస్థానంలో మూల మంత్రజపం

● దేవతాహోమాలు,పూర్ణాహుతిలో కుటుంబ సమేతంగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్,జనవరి 19 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మూలమంత్ర జపము, దేవతహోమాలు, పూర్ణాహుతి పూజలో పాల్గొన్నారు. అనంతరం వారు వేద పండితుల అర్చనల మధ్య శ్రీ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... చిత్తారమ్మ దేవి 50వ స్వర్ణోత్సవాల జాతరలో భక్తులు అధిక సంఖ్యలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో చిత్తారమ్మ దేవి జాతర రాష్ట్రం నలుమూలల తెలిసేలా ప్రయత్నం చేస్తానన్నారు.

## శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్,జనవరి 19 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ గాజుల రామారం చిత్తారమ్మ దేవాలయంలో ఆదివారం నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక్కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , సిద్దనోల సంజీవరెడ్డి ,పాలకృష్ణ ,రాజేందర్ రెడ్డి ,బల్ రెడ్డి అవిజె హన్మంతు ,శ్రీధర్ వర్మ , శ్రీకాంత్,వేణు గౌడ్ నరేందర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు

● విగ్రహం ఏర్పాటుకు స్థలం ఎంపిక

● ఫిబ్రవరి 19 విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



జగ్గయ్యపేట,జనవరి 19 (వార్తాప్రభ) : పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ కమిటీ మరియు ఉత్సవ కమిటీ హిందూ చైతన్య వేదిక కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని విజయవాడ రోడ్ లో తొర్రగుంటపాలెం సెంటర్లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలంగా కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, పిన్నం వెంగళరావు, సంకా భాస్కర్, తూములూరి అశోక్, నోముల రఘు, అల్లి రవిచంద్ లుఎంపిక చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని జే విష్ణు అందజేస్తానని తెలిపారు. విగ్రహ ఏర్పాటు కు సంబంధించిన సమాచారాన్ని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రకూ తెలియజేయడంతో విగ్రహ ఏర్పాటు చేయబోయే స్థలం వద్దకు వచ్చి చైర్మన్ రాఘవేంద్ర ఆ ప్రాంతాన్ని పరిశీలించి విగ్రహ ఏర్పాటుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటు విషయమై జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి ఇతర పెద్దలకు కలసితెలియజేయటం జరుగుతుందన్నారు. విగ్రహ ఏర్పాటుకు సహకారాన్ని అందిస్తానని వివరించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ చేసిన ధర్మ పాలన, రాజ్య పాలన ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని భావించి యువతకు ఆదర్శంగా ఉండే విధంగా స్ఫూర్తిని నింపేందుకు పట్టణంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఏర్పాటుకు సంబంధించి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులను ఆదుకోండి

● నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట నరసింహారావు కు ఘన సత్కారం



నందిగామ,జనవరి 19 (వార్తాప్రభ) : నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారిగా ఉండాలని నియోజవర్గం నాయి బ్రాహ్మణ గౌరవ అధ్యక్షులు అన్నవరపు గణపతి రావు కోరారు. ఆదివారం రైతుపేటలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట నరసింహారావును స్థానిక నాయి బ్రాహ్మణ సోదరులు గణపతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణపతి రావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో నాయి బ్రాహ్మణులకు అన్యాయం జరిగిందన్నారు.నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలుగా అండగా ఉండాలని గణపతి రావు కోరారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సురవరపు నాగరాజు, నిడమానూరు రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు రాయల శ్రీనివాసరావు,నాయి బ్రాహ్మణ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు దాసు వెంకటేశ్వర్రావు, రంగనాయకులు,బట్లూరు రమేష్,దాసు జయరాం, మునుగోడు శివ,తిరుపతిరావు, మార్కపూడి వెంకటేశ్వరరావు, నవీన్ బాబు తదితర నాయి బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి - ఏ సి పి తిలక్



కంచికచర్ల,జనవరి 19 (వార్తాప్రభ) : రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం కంచికచర్ల మండలం పరిధిలో కీసర స్వర్ణ టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ సి పి తిలక్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని జాగ్రత్తలు పాటించడం వల్ల సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని రోడ్డు భద్రత లు పాటించకుండా వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదానికి గురవుతే మనల్ని నమ్ముకొని ఉన్న కుటుంబం రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని సూచించారు హెల్మెట్ పెట్టుకుని వాహనం నడిపే వాహనదారులను అభినందించారు. ఈకార్యక్రమంలో కంచికచర్ల ఎస్సై బి రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తే..... రాబోవు ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జండా ఖాయం..

● పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి,జనవరి 19 (వార్తాప్రభ) : బంజారాహిల్స్ లోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయంలో మియాపూర్,మాదాపూర్,కొండాపూర్ డివిజన్ లోనీ పలువురు తెలుగుదేశం పార్టీ నుండి నల్లూరి పట్టాభి రామ్,కనికంటి ప్రభాకర్ రావు,అంకమ్మ చౌదరి,బ్రహ్మ, వెంకటేష్,శ్రీకాంత్,ప్రభాకర్ రెడ్డి,సాగర్,నరసింహ మొదలగు వారు భారతీయ జనతా పార్టీలో చేరగా వారిని కండువా కప్పి పార్టీలోకి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ లు సాదరంగా ఆహ్వానించారు,తదనంతరం నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రాలు అందజేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు,పార్టీ ఆదేశాల మేరకు సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు,రాబోయే రోజుల్లో ఈ ఎన్నికలు జరిగిన పార్టీ గెలుపుకోసం కృషి చేస్తూ,అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని సూచించారు, అలవికాని అమలకు నోచుకోని,హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ,12 నెలలలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని,తీవ్ర వ్యతిరేకత వచ్చిందని,ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని,మనం రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరిస్తూ,భారతీయ జనతా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే అధికారంలోకి రావడం తథ్యం అన్నారు,ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని ఎత్తిచూపుతూ పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణయాదవ్,లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేశ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,జితేందర్,వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ రావు, రెడ్య నాయక్,శివ, రవీందర్,రత్నం,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మోటూరి నారాయణరావు కు "తెలుగు కీర్తి" పురస్కారం



శేరిలింగంపల్లి,జనవరి 19 (వార్తాప్రభ) : తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి,జర్నలిస్టు డాక్టర్ మోటూరి నారాయణ రావు "తెలుగు కీర్తి" పురస్కారానికి ఎంపికయ్యారు.ఈ మేరకు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్,ప్రపంచ తెలుగు సాహిత్య,సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగు భాషా,సంస్కృతి,తెలుగు వైభవం,తెలుగు సాహిత్యం,తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా పనిచేస్తూ..సాహిత్య,సామాజిక సేవా ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ,బుక్ ఆఫ్ రికార్డ్స్,వరల్డ్ రైటర్స్ ఫోరం,వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21 వ తేదీన విజయవాడలోని శ్రీ కౌత పూర్ణానంద్ విలాస్ కళా వేదికపై జరిగే జాతీయ సమావేశంలో తెలుగు కీర్తి పురస్కారం అందుకోనుండటంపై కవి మోటూరి నారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు.ప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్,ప్రపంచ తెలుగు సాహిత్య,సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..

## చదలవాడ బాబి కుటుంబానికి తోట రాంజీ పరామర్శ



కిర్లంపూడి,జనవరి 19 (వార్తాప్రభ) : ది కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి కుటుంబానికి మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు,జగ్గంపేట నియోజక వర్గం వైసీపీ యువ నాయకుడు తోట రాంజీ పరామర్శించారు.బాబి మాతృమూర్తి చిన్నదేవి ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ,బాబి తండ్రి చదలవాడ రాంబాబును, సోదరుడు చదలవాడ వేణుతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బాబి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో తోట వరహాలయ్య,వేగి రామకృష్ణ,ఆదారి మహేష్, లంక మూర్తి, గోపు నారాయణమూర్తి,తదితరులు ఉన్నారు.

## కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కి వీడ్కోలు పలికిన పలికిన నెట్టెం రఘురామ్



జగ్గయ్యపేట,జనవరి 19 (వార్తాప్రభ) : గన్నవరం సమీపంలోని కొండపావులూరులో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్ ఎన్ఐడీఎం ప్రాంగణాలను ప్రారంభించేందుకు విచ్చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో కలిసి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రఘురామ్ ని అమిత్ షా కి పరిచయం చేశారు.

# కూటమి ప్రభుత్వం రైతులపై ఎందుకు ఇంత నిర్లక్ష్యం

**● ఉచిత కరెంటు అంతా మోసం ● రైతులకి యూరియా (ఎరువు) ఎక్కడ? పండించిన పంటకి గిట్టుబాటు ధర ఎక్కడ?**

**● రైతులకు ఉచితంగా తొమ్మిది గంటల కరెంటు ఇవ్వాలి ● తన్నీరు నాగేశ్వరరావు**



**జగ్గయ్యపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రైతులకి ఉచిత కరెంటు పై మీడియాతో నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ 9 గంటల ఉచిత విద్యుత్ ఒక గంట తగ్గించి 8 గంటలకు కుదించి, మరలా ఒక గంట తగ్గించి 7 గంటలు మాత్రమే ఇస్తూ ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు చెప్పిన కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది అన్నారు. 9 గంటల కరెంటు ఉచిత కరెంటు ఇవ్వకపోతే రైతులు వేసుకునే పంట వరి, మొక్కజొన్న, మిర్చి ఎండిపోయే ఆస్కారం ఉంటుంది, కనుక రైతులను దృష్టిలో ఉంచుకొని యధావిధిగా 9:00 ఉచిత కరెంటు ఇవ్వాలి అన్నారు. అలాగే ఎరువులు అందుబాటులో లేవు ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి ఎరువులు అరకొరగా ప్రైవేట్ షాపులో కొనటమే తప్ప ప్రభుత్వం ద్వారా, సొసైటీలు ద్వారా రైతులు పొందిన అనువాలే లేవన. యూరియా కొనాలి అంటే దొరికే పరిస్థితి లేదు, 270 కి కొనాల్సిన యూరియా బస్తా, దాన్ని 350 కూడా దొరకటం ఇబ్బందిగా ఉంది. పక్క రాష్ట్రంలో పోయి తీసుకొని రావాల్సిన పరిస్థితి ఉంది అన్నారు.ఒక పక్కన తొమ్మిది గంటల కరెంటు ఇవ్వట్లే మరో పక్కన రైతులకు కావాల్సిన ఎరువులు అందట్లేదు పండించిన పంటకి గిట్టుబాటు ధరలు లేవు దళారి చేతిలో నలిగిపోతున్న రైతులు ప్రభుత్వం రైతులని పూర్తిగా గాలికి వదిలేసి మోసం చేసిందిని.గత వైయస్ జగన్మోహన్ రెడ్డి , ప్రభుత్వ హయంలో రైతులకు ప్రతి ఏటా పంపిణీ చేసిన రైతు భరోసాను పెంచి రైతులకు మరింత మేలు చేస్తామని చెప్పి రైతాంగాన్ని దగా చేసి రైతులకు ఆర్థిక సహాయం చేయకుండా రైతుల నడ్డి విరిచారు అన్నారు. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయంలో రైతుల వద్ద నుండి రైతులకు సరైన గిట్టుబాటు ధరతో బి.పి.టి ధాన్యమును సుమారు 2,100 రూపాయలు పైనే అధిక ధరతో పొలముల వద్దనే రైతుల వద్ద ధాన్యమును కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రస్తుత సంవత్సరము బి.పి.టి ధాన్యమును 1450, 1550 రూపాయలు నుండి ఒక వంద హెచ్చు తగ్గులతో కొనుగోలు చేస్తున్నారని, అలాగే మిర్చి పత్తి ఎత్తుకొని మొత్తుకోలిగే ఉండి సరైన ధర లేక సతమతం అవుతున్న రైతులు కూటమి ప్రభుత్వంలో రైతాంగం అర్థికముగా తీవ్ర నష్టపోతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఉచితంగా తొమ్మిది గంటల కరెంటు ఎరువులు గిట్టుబాటు ధర అందే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే వుంటుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన సుపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ అడ్వకేట్ రాష్ట్ర బిసి చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షురాలు వేముల బేబీ రాణి, జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, పట్టణ మాజీ మహిళా సమైక్య అధ్యక్షురాలు షేక్ మునిరా బేగం, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్టర్ బత్తుల రామారావు, మాజీ ఎంపీటీసీ పెంటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు కన్న మాల శామ్యూల్, చాపల వెంకటేశ్వర్లు దేరంగుల శీను, గోగుల వెంకయ్య, గంగోలి వినోద్ కుమార్, గొట్టిపాల్ల సురేష్, పిట్టల సత్యానారాయణ, బండి రాజు, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్



**విజయవాడ పశ్చిమ,జనవరి 19 (వార్తాప్రభ) :** బెజవాడ కనకదుర్గమ్మ ను ఆదివారం దర్శించుకున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శ్రీ అమ్మవారి దర్శనార్థం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం ఆలయమునకు రాగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులుచే వీరికి వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటంని ఆలయ ఆలయ అధికారులు. అందజేశారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికులుకు చీరలు దుప్పటలు పంపిణి



**జగ్గయ్యపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** పట్టణంలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నేను సైతం హృదయ స్పందన సేవ కార్యక్రమం ఆధ్వర్యంలో వేల్పుల మాణిక్యారావు మున్సిపల్ పారిశుధ్య కార్మికులుకు చీరలు, దుప్పటలు, పంపిణి చేసారు మరియు ప్రతి ఒక్కరు మన జగ్గయ్యపేట ను కూడా స్వచ్ఛ జగ్గయ్యపేట గా పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అదే విధంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం గా ఉండాలి అని వార్డులు, పచ్చని చెట్లు, పరిశుభ్రం, పచ్చదానం తో మన జగ్గయ్యపేట ప్రజలు అందరూ ఆరోగ్యం గా ఉండాలని కోరుకుంటూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రతి ఒక్కరు సహకరించాలని, మన రాష్ట్రం లోనే మన జగ్గయ్యపేట పట్టణం పారిశుధ్య కార్యక్రమం లో ప్రధమ స్థానం లో ఉండాలి అని హృదయ స్పందన సేవ సంఘ అధ్యక్షుడు వేల్పుల మాణిక్యారావు కోరారు.

## రాష్ట్ర బి.సి చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షురాలు హైకోర్టు అడ్వకేట్ వేముల బేబీ రాణి ని సన్మానించిన తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** పట్టణంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర బి.సి చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మరియు హైకోర్టు అడ్వకేట్ వేముల బేబీ రాణి నియోజకవర్గ బీసీ సంక్షేమ ముఖ్య నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు తో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. బీసీలందరూ ఎవరు అధైర్య పడవద్దు బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసింది జగన్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. మన సోదరీ, సోదరీమణులందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ఎవరు భయపడాల్సిన పనిలేదు అని అన్నారు.బీసీ అంటే బ్యాక్ బోన్ అని నిరూపించి నామినేట్ పదవుల్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంటే మనమందరం నడవాలి అని తెలియజేశారు.ఒకపక్క పదవుల్లో మహిళలకి, బీసీలకి ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా సంక్షేమానికి ఊపిరి పోసింది జగన్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో మనమందరం కలిసి సమిష్టిగా పనిచేసే జగన్ కి మద్దతు ఇద్దామని తెలియజేశారు. తదనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన హై కోర్ట్ అడ్వకేట్ బేబీ రాణి ని శాలువా తో నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు , వైసీపీ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సంక్షేమ ముఖ్య నాయకులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరుపాడు, అంపాపురంలో ఉచిత వైద్య శిబిరం



**హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం అంపాపురం , కోడూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయములలో ఆదివారం విజయవాడ అరుణ్ కిడ్నీ సెంటర్ వారు ఉచిత వైద్య శిభిరం ద్వారా డా.అమ్మన్న,డా.శ్రీ లక్ష్మి రెండు గ్రామమములోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు.

## నగర పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

**● యోగివేమన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్న నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు**



**విజయవాడ పశ్చిమ,జనవరి 19 (వార్తాప్రభ) :** దార్శనికుడు ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన జయంతి సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు కార్యాలయంలో యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..... తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన, సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, ప్రతి ఒక్కరికి అర్థమయ్యే భాషలో పద్యాలను వినిపించి అందరిని మెప్పించిన మహాకవి వేమన అని అన్నారు. వేమన ఒక ప్రజాకవి, సంఘ సంస్కర్త అని, ఆయన పద్యాలను వినని వారు, తెలియని వారుండరు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. అటువంటి మహనీయుని జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించుకోవడం, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సి పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ తో పాటు, ట్రైనీ ఐ. పి. ఎస్. మనీషా , సి. పి. ఓ అధికారులు, పోలీస్ అధికారులు, సి.పి.ఓ.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కి జిల్లా, నగరం తరుపున ఘన స్వాగతం

**● స్వాగతం పలికిన ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**





**విజయవాడ పశ్చిమ,జనవరి 19 (వార్తాప్రభ) :** విజయవాడ నగరంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నేపథ్యంలో గూడవల్లి నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు సుమారు 16 కిలోమీటర్ల మేర రూట్ మరియు ప్రకాశం బ్యారేజ్ నుండి హెూటల్ నోవాటేల్ వరకు రూట్, నోవాటేల్ పరిసర ప్రాంతాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు పటిష్టమైన భద్రత చర్యల చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసం నుండి హెూటల్ నోవాటేల్ కు చేరుకున్న కేంద్ర హెూంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా కి పుష్పగుచ్ఛం లతో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా. ఘన స్వాగతం పలికారు. గూడవల్లి నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు, ప్రకాశం బ్యారేజ్ నుండి హెూటల్ నోవాటేల్ వరకు రూట్ మరియు నోవాటేల్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బందొబస్త్ ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలను ఆదేశించారు.

## భారీ ఆహ్వానం పలికిన వైసీపీ నేతలు





**విస్సన్నపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా వైసీపీ నేతలు భారీ ఆహ్వానం పలికారు. తిరువూరు నియోజకవర్గంలో గంపలగూడెం ఏ కొండూరు తిరువూరు మండలాలతో పాటు విసన్నపేట మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిల్లి మెర్సి వనజాక్షి రాజేష్ దంపతులు, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వైసిపి నాయకులు రామవరపు దుర్గారావు తదితరులు పట్టు శాలువాలతో పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలికారు.

## కిమ్స్ శిఖర హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**● 1160 మందికి ఉచిత వైద్య పరీక్షలు**



**విజయవాడ పశ్చిమ,జనవరి 19 (వార్తాప్రభ) :** మన గురజాల వాస్తవీడు తన సొంత ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సాయం చేస్తు గుంటూరు పట్టణం నందు మెదడు మరియు వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులుగా పేరుపొందిన డాక్టర్ చిట్టెం లక్ష్మణ్ గారు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది, దేశవ్యాప్తంగా ప్రఖ్యాతగాంచిన కిమ్స్ హాస్పిటల్స్ గుంటూరులో ఏర్పాటుచేసిన కిమ్స్ శిఖర హాస్పిటల్స్ తరపున మన గురజాల పట్టణమునందుగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆదివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి 1160 మందికి పైగా వివిధ రకాల పరీక్షలు మరియు ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు మెదడు, నరములు ,కాలేయం ,గుండె , ఊపిరితిత్తులు, జనరల్ సమస్యలు, స్త్రీ సమస్యలు మరియు చిన్నపిల్లల సమస్యలు ,గ్యాస్ సమస్యలు, చెవి ముక్కు గొంతు సమస్యలు ఈ వైద్య శిబిరం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం గురజాలలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చిట్టెం లక్ష్మణ్ మాట్లాడుతూ ఇది నేను పుట్టిన ఊరు, తాను చదువుకున్న బడి నా ఊరు నాకు ఎంతో ఇచ్చింది నేను నా ఊరిని ఎప్పటికీ మరువను ఈ ప్రాంత ప్రజలకి ఎప్పటికీ నేను రుణపడి ఉంటాను ఎటువంటి ఆరోగ్యపరమైన ఇబ్బంది కైనా మన గుంటూరు నగరంలో గల ఎంతో అత్యాధునిక వైద్య సేవలు మరియు పరికరాలతో కిమ్స్ శిఖర హాస్పిటల్ పేరుతో అత్యాధునిక వైద్యం అందిస్తున్నామని అలాగే ఎటువంటి క్లిష్టమైన వైద్యానికైనా హైదరాబాద్ వంటి నగరానికి వెళ్లకుండా గుంటూరు నగరం లోనే వైద్య సేవలు అందిస్తున్నామని, ఈ ప్రాంత ప్రజలకు ఉచితముగా ఓపి మరియు వైద్య పరీక్షలపై సాధ్యమైనంతవరకు రాయితీలతో సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కిమ్స్ శిఖర హాస్పిటల్స్ యూనిట్ హెడ్ డాక్టర్ ముక్తార్ , సూపర్ స్పెషాలిటీ వైద్యులు , వైద్య బృందం, గురజాల ప్రాంత డి ఎస్ పి జగదీష్ ఐపీఎస్ , తాసిల్దార్ శ్రీనివాస్ రావు , గురజాల మున్సిపల్ కమిషనర్ వైవిఎన్ శివన్నారాయణ , రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ తోనే రాజకీయ చైతన్యం..

**● ఎన్టీఆర్ సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట, జనవరి 19 (వార్తాప్రభ) :** ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో బంగారు కోట్ల సెంటర్ వద్ద నుండి భారీ బైక్ ర్యాలీతో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి తెదేపా నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన శాసనసభ్యులు & ఏపీ పిఏసి సభ్యులు టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య . అనంతరం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్స్ అందజేయడం జరిగింది. అనంతరం కాకాని నగరంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి మరియు తొర్రగుంటపాలెంలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్న క్యాంటీన్లో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఉక్కు కళా వేదిక నందు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు సౌజన్యంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ సంక్షేమ యుగానికి ఆద్యుడు ఎన్టీఆర్.సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అని భావించి పేదల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారు.సంక్షేమ యుగానికి ఆద్యుడు అయ్యాడు అని అన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే నేడు దేశమంతా అమలవుతున్నాయి అన్నారు పేదవాడి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాలనే ఆలోచన చేసి వాటిని సమకూర్చిన మొదటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. యువతకు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ దేశంలోనే మొట్టమొదటి సారిగా స్థానిక సంస్థలలో మహిళలకు,బిసి లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అనేకమంది మహిళకు,బిసిలకు రాజకీయ భవష్యత్తు ప్రసాదించారు.ఇది కూడా ఈరోజు దేశం అంతా అమలు అవుతున్నది. 42 సంవత్సరాల క్రితం ఎన్టీర్ ప్రవేశ పెట్టిన అనేక పథకాలు ఈరోజు దేశం అంతా అమలు అవుతున్నాయనటే అయన విజనరీ ఎటువంటిదో అర్థమవుతుంది అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరలా ఎన్టీయార్ ఆశయాలు అమలవుతున్నాయి.ఈ సందర్భంగా మనందరం అయన ఆశయ సాధనకు కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు , శ్రీరాం చిన్నబాబు ,రంగాపురం రాఘవేంద్రరావు, గింజుపల్లి రమేష్, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఎలమంచిలి రాఘవ, పద్మనాభుని కుటుంబరావు, దూళిపాళ్ల లక్ష్మణరావు, కట్టా వెంకట నరసింహారావు, ఏలూరి గోపాలరావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకటరావు, సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్, గొట్టె నాగరాజు, ఇర్రి నరసింహారావు, కర్ల జోజి మరియు నాయకులు కొల్లి మార్షల్ స్టాలిన్, గట్టిడి దుర్గాప్రసాద్, అట్లూరి వెంకటేశ్వరరావు, కళ్యాణం కృష్ణారావు, గుంజ ఏడుకొండలు, సయ్యద్ అన్వర్, కటికల అనిల్, మల్లెల కొండ, మెడక కోటేశ్వరరావు, మాలెంపాటి సురేష్, మారేపల్లి శౌరి, ముల్లపూడి అప్పారావు, షేక్ మదార్, సుంకర వెంకటాచారి, భోజరాజు, కుంచపర్తి నాగేశ్వరరావు, పునుగుపాటి పుల్లారావు, కోటగిరి సుధాకర్ మరియు వివిధ హెూదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనకంచి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివసు కార్యక్రమం




**జగ్గయ్యపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** కొనకంచి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారిని కె ఉషారాణి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివసు కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత మరియు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివసు ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించి ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. అపరిశుభ్రత వలన కలిగే అనారోగ్యాలు గురించి సమస్యల గురించి వివరించి ర్యాలీ నిర్వహించడం జరిగింది.వాసవ్య మహిళా మండలి వాలంటీర్ వెంకటేశ్వర్లు బాల్యవివాహాల నిరోధక గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో సచివాలయ అంగన్వాడి వైద్య ఆరోగ్య సిబ్బంది ఆయుర్వేదిక్ డాక్టర్ కె వాణి గారు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# 23వ జ్ఞానమాల కార్యక్రమం

**● 23వ ఆర్టికల్, బలవంతపు శ్రమ,బానిసత్వం, దోపిడిని నిషేధిస్తుంది**



**జవహర్ నగర్,జనవరి 19 (వార్తాప్రభ) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక జవహర్ నగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ ప్రధాన రహదారిపై వున్నా, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయులకు ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 23వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు పూలమాలలు వేసి.భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, 26వ డివిజన్ కార్పొరేటర్ పానిగంటి బాబు కళాకారులు గద్దం గిరి, ఎర్ర రమేష్, గాదె రమేష్ , హాజరై అంబేద్కర్ కి పూల మాలలు సమర్పించారు. ఈ సందర్భంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 బలవంతపు శ్రమ.బానిసత్వం. దోపిడిని నిషేధిస్తుంది, ఇది వ్యక్తుల హక్కులు గౌరవాన్ని గుర్తిస్తుంది. అని తెలియజేస్తూ ముఖ్య అతిథులకు శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్నూరు కాపు సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**జవహర్ నగర్,జనవరి 19 (వార్తాప్రభ) :** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో మున్నూరు కాపు సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.ఎల్.సి తీన్మార్ మల్లన్న తో కలిసి జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొన్నగంటి బాబు, జవహర్ నగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ పటేల్, సంఘం నాయకులు, యువ నాయకులు శేఖర్ పటేల్, విశ్వనాథ్ పటేల్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు రెండు కోట్ల 11 లక్షల రూపాయల నిధులతో పలు వార్డులలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,

**-కీసర, దమ్మాయిగూడ,జనవరి 19 (వార్తాప్రభ) :**

# "విద్యా వికాస్" పబ్లిక్ స్కూల్ 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక







**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** విద్యా వికాస్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్, 2010 బ్యాచ్ విద్యార్థులు జనవరి 18,శనివారం పాఠశాల ప్రాంగణంలో ఒక గొప్ప పునఃకలయికను నిర్వహించడంతో జ్ఞాపకాలు మరియు ఆనందంతో విద్యా వికాస్ ప్రాంగణం ఆత్మీయంగా మారింది. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు పాసయి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగింది, మరియు ఇది మాజీ సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు తిరిగి కలుసుకోవడానికి మరియు వారి ఉమ్మడి జ్ఞాపకాలను జరుపుకోవడానికి అవకాశాన్ని కల్పించింది.పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమావేశం కు హాజరైన వారికి హృదయపూర్వక స్వాగతంతో ప్రారంభమైన బాగా ప్రణాళిక చేయబడిన సందర్భం, విద్యార్థుల జీవితాలకు వారు చేసిన అమూల్యమైన కృషికి గుర్తింపుగా ఈ కార్యక్రమంలో తమ "బిగ్ సర్" ఏం.సుబ్బారావు,ఆత్మీయ "చిన్న సర్" కె.సాంబశివ రావు లను సత్కరించారు. పూర్వ విద్యార్థులు హృదయపూర్వక తమ అనుభవాలను, తమ విశేషాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం, ఇంటరాక్టివ్ సెషన్లు మరియు పాఠశాల ప్రాంగణంలో జ్ఞాపకాల పర్యటన వంటి కార్యకలాపాల సమ్మేళనం జరిగింది. హాజరైనవారు తరగతి గదులు, క్రీడా మైదానాలు మరియు వారికి ముఖ్యమైన అర్థాన్నిచ్చే ఇతర సుపరిచితమైన ప్రదేశాలను తిరిగి సందర్శించడం ద్వారా వారి ప్రియమైన జ్ఞాపకాలను తిరిగి పొందారు.ఈ పునఃకలయికలో ముఖ్యాంశం ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులను సత్కరించడం మరియు ప్రత్యేక భోజనం ఏర్పాటు చేయడం, ఇది స్నేహాన్ని పెంపొందించడం మరియు పూర్వ విద్యార్థులు పంచుకున్న కథలు మరియు నవ్వుల ద్వారా బంధం ఏర్పరచుకోవడానికి ఒక స్థలాన్ని సృష్టించడం. ఈ కార్యక్రమం గ్రూప్ ఫోటో మరియు భవిష్యత్తులో ఇలాంటి సమావేశాల ద్వారా సంబంధాలను సజీవంగా ఉంచుతామని హామీ ఇవ్వడంతో ముగిసింది.2010 బ్యాచ్ పాఠశాల యాజమాన్యం పెద్ద సార్,చిన్న సర్ మరియు ఉపాధ్యాయుల నిరంతర మద్దతు మరియు వారి ప్రయాణంలో భాగమైనందుకు వారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక విద్యా వికాస్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్లో పెంపొందించబడిన బలమైన సంబంధాలు మరియు జీవితకాల స్నేహాలకు నిదర్శనం, ప్రతి ఒక్కరికీ విద్యా వికాస్ కుటుంబంలో భాగమైనందుకు కొత్త భావాన్ని మరియు గర్వాన్ని మిగిల్చింది.

## ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ వారిచే "ఉచిత మెగా మెడికల్ క్యాంపు"




**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** అన్న ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా గుడివాడ బంటుమిల్లి రోడ్, పెద్ద వీధి, సంఘం బడిలో ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు మణిపాల్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ వారి వైద్య బృందం తో బి. పి, షుగర్, ఈసీజీ, 2డి, ఇ.సి.ఓ గుండె పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి డాక్టర్ శివ కోటేష్, డా॥.ఎన్. సందీప్, డా॥. అజయ్ గార్ల పర్యవేక్షణ లో అవసరమైన మందులు ఎన్టీఆర్ ట్రస్ట్, హైదరాబాద్ వారి సహకారం తో ఉచితంగా పంపిణీ చేసి, కళ్ళ జోళ్ళు రాయితీ పోను 300/- లకే అందచేశారు. ఈ క్యాంపు వాకర్స్ జిల్లా 204 ఎలక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, పూర్వ గవర్నర్ పర్వతనేని చంద్రశేఖర్, టిడిపి నాయకులు సిహెచ్ జగన్ మోహనరావు గార్లు ప్రారంభించగా అధ్యక్షులు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాస్, కోశాధికారి చింతా రామకృష్ణ, మెరుగుమాల శివరామకృష్ణ, బొప్పన కుటుంబ రావు, లింగం చిట్టి బాబు, మున్నలూరి రామకృష్ణ, కందిపల్లి సూర్యనారాయణ, పినపాల చంద్రశేఖర్, తమ్మినేని రామమోహన్, వంగపండు బ్రమ్మాజి, వెంపల అప్పారావు, పాండు, మహిళా వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎం. దీవెన, సెక్రటరీ, వి. ప్రతిమ, ట్రజరర్, ఎం. కృష్ణ కుమారి తదితరులు.. పాల్గొనగా వడ్డాది నాగరాజు క్యాంపుకు వసతి, భోజనం ఏర్పాట్లు చేశారు. పెద్దవీధి ప్రాంత ప్రజలు 228 మంది సద్వినియోగం చేసుకోగా 68 మంది కళ్లజోళ్ళు అందజేశారు.

## అంబేద్కర్ అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలి -వామపక్ష నాయకులు




**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ని అవమానిస్తూ ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణం రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ వామపక్షా నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్లో వామపక్ష నాయకులు ఆర్సిపి రెడ్డి, చింతలూరి సత్యనారాయణల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమిత్షా మతోన్మాదం నశించాలన్నారు. దేశ రాజ్యాంగాన్ని కించపరుస్తూ పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పార్లమెంట్లో తూట్లు పొడిచే విధంగా అమీషా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. రాజ్యాంగం వల్ల అమీషా హోం మంత్రి అయ్యారన్న విషయాన్ని మర్చిపోవడం బాధాకరమన్నారు. తక్షణం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు కొమ్ముల సురేష్, లంకా సురేంద్ర, ఆర్.కొండ, కోమరవోలు లక్ష్మణరావు, అరుణ, వేసపోగు యేసయ్య, నారాయణ, వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు, నాంచారయ్య, ఎలీషారావు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా సభకు గుడివాడ నుండి 2 బస్సుల్లో బిజెపి నాయకులు



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** హోం మంత్రి అమిత్ షా గన్నవరం నియోజవర్గం లోని కొండపావులూరులో జరిగే సభకు వెళ్ళే 2 బస్సులకు ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు జెండాను ఊపి ప్రారంభించారు. స్థానిక కొత్త మున్సిపల్ కార్యాలయం నుండి కొండ పావులూరుకు వెళ్ళే బస్సులకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జిల్లా నాయకులు సూరే గాంధీ, యర్రబోతు అర్జున్, నాయకులు కె.కె.డి ప్రసాద్, మాచర్ల రమకృష్ణ, వాసుపల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డా॥ పుల్లేటికుర్తి కి తెలుగుతేజం పురస్కారం



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డా॥ పిఎన్వి శ్రీనుబాబు తెలుగుతేజం పురస్కారం అందుకోనున్నారు. సమీక్షకునిగా, కవిగా రచయితగా సామాజికవేత్తగా అటు సాహితీరంగంలోను, ఇటు విద్యారంగంలోను రాణిస్తున్న శ్రీనుబాబును తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పొయట్రీ అకాడమీ గోదావరి కల్చరల్ అసోసియేషన్లు సంయుక్తంగా ఈ పురస్కారాన్ని అందజేయనున్నాయి. ఆయా సంస్థల అధ్యక్షులు సికెవిరావు, కె.రాఘవేంద్ర, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక తదితర సంస్థల ఆధ్వర్యాన ఈనెల 21వ తేది పురస్కారాలను అందజేసి సత్కరించనున్నారు. పురస్కార గ్రహీత శ్రీనుబాబును సాహితీ వేత్తలు వివి రాఘవా చారి, చింతలూరి సత్యనారాయణ, యలమర్తి కోటేశ్వరరావు, ముంతా వెంకటే శ్వరరావు, కొల్లి రమావత్, టి. ఈశ్వర భూషణం, డా॥ బి. పార్థసారధి, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బుర్రా కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డా॥ పి. కోదండ రామారావు, డా॥ ఎం. ఆర్సిహెచ్ శాస్త్రి, యాజమాన్య సలహా దారులు డా॥ పి.రవీంద్రబాబు, డైరెక్టర్లు డా॥ జివిఎన్ఎన్ఆర్వి ప్రసాద్, డా॥ ఎం. రామరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు కోసూరి రాజశేఖర్, విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు భవిరి శంకరనాథ్, భవిరి రవి, వసుధ బసవేశ్వరరావు, సాహితీప్రముఖులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## గుడివాడలో రోటరీ మెడికల్ క్యాంపు




**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** ఆదివారం గుడివాడ -కోతి బొమ్మ సెంటర్లోని ప్రభావతి గార్డెన్స్ లో గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు డా॥ తిపిర్నేనేని లక్ష్మీ పెరుమాళ్ళు, కీర్తిశేషులు ప్రభావతి మరియు కీర్తిశేషులు చలసాని చౌదరి రాయన్ గార్ల జ్ఞాపకార్ధం డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ వారీ సహకారంతో నిర్వహించిన మెడికల్ క్యాంపులో సుమారు యాభై ఐదు మంది బాధితులు వైద్య సేవలను పొందారు. ఈ క్యాంపులో గుండె మరియు నరముల వ్యాధులకు సంబంధించిన విభాగాలకు డాక్టర్ ఇ. కార్తీక్, డా॥ బి.నీలిమ మరియు డా॥ బి.విష్ణు లు వైద్య సేవలను అందించారు. ఈ క్రమంలో వైద్య సేవలు పొందిన వారికి ఉచితంగా మందులు కూడ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, పూర్వ అధ్యక్షులు ఎం.రమణమూర్తి, బి.శంకరరావు, సభ్యులు వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బైండ్ల కులస్తులకు తక్షణమే కుల ధ్రువీకరణ పత్రాలు అందేలా ఆదేశాలు ఇవ్వాలి..



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో, ఏపీలో షెడ్యూల్ కులాల్లో ఉన్న బైండ్ల కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా కుల ధ్రువీకరణ పత్రములను గ్రామ సచివాలయాల నుండి పొందలేకపోతున్నామని తక్షణమే ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా, ఆయా మండల తాసిల్దార్లకు ఆదేశాలు జారీ చేయమని, బైండ్ల కులస్తులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా షెడ్యూల్ కులాల్లోని బైండ్ల కులస్తులకు ,హిందూ బైండ్ల కుల ధ్రువీకరణ పత్రములను వెంటనే మంజూరు చేసే విధంగా ఆదేశాలను జారీ చేయమని గౌరవ ముఖ్యమంత్రివర్యులను, ఆంధ్రప్రదేశ్ బైండ్ల సంఘం రాష్ట్ర కమిటీ వినతిపత్రం రూపంలో కోరారు. ఈ ప్రజా వేదికలో గౌరవ రాష్ట్ర హోం మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు,గౌరవ ఎమ్మెల్సీ అశోక్ బాబు గారికి ఏపీ బైన్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు , బైండ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుఆంధ్రప్రదేశ్ మందపాటి పాపారావు బైండ్ల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్లపాటి సురేష్ బైండ్ల, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేపల్లి బాలస్వామి బైండ్ల, రాష్ట్ర ట్రెజరర్ వల్లపుదాసు గురవయ్య బైండ్ల ,కృష్ణాజిల్లా బైండ్ల సంఘం అధ్యక్షుడు నిడుమోలు పెద్దిరాజులు కలిశారు.

## తారకరామా వాకర్స్ క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ 18-1-25 శనివారం రాత్రి, నూతన కార్యవర్గం 2025 కి ప్రమాణ స్వీకారం స్థానిక శ్రీ జీవన్ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారానికి వాకర్స్ జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు పాల్గొని నూతన కార్యవర్గము చే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మెరుగుమాల బ్రహ్మయ్య అధ్యక్షునిగాను, బచ్చు రాధాకృష్ణ కార్యదర్శి గాను, పంది నాంచారయ్య కోశాధికారి గాను, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. సంస్థ గార్డియన్ కొల్లాబత్తుల రామకృష్ణ నూతన కమిటీకి వెన్ను దన్నుగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశానికి సభ్యులు ఆహ్వానితులు, హాజరై విజయవంతం చేసి నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలియజేశారు. 24వ సంవత్సర అధ్యక్షుడు డోరెడ్ల శ్యాం బాబు గారు నూతన కమిటీకి చార్జ్ అప్పగించి అభినందనలు తెలియజేశారు.

## తన ఫోటోలతో కట్టిన బ్యానర్లకు నాకు సంబంధం లేదు

**● పొలిటికల్ ఎనాలసిస్ట్ కె. వినోద్ కుమార్**

**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** శాంతిభద్రతలకు విగాతం కలిగిస్తూ, రాజకీయ కక్షలు ప్రేరేపించేలా బ్యానర్లు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ గుడివాడ టూ టౌన్ పోలీసులకు పొలిటికల్ ఎనాలసిస్ట్ కె. వినోద్ కుమార్ ఫిర్యాదు చేసారు. వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో చర్చనీయాంసమైన రఘురామ కృష్ణంరాజు, కేసు వ్యవహారంపై తన ఫోటోలతో కూడిన ప్లెక్సీలను గుడివాడలో కట్టారని, వాటితో తనకు ఎటువంటి సంబంధం లేదని పొలిటికల్ ఎనాలసిస్ట్ కే వినోద్ కుమార్ ప్రకటించారు. తన ప్రమేయం లేకుండా రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కొందరు కుట్రపూరితంగా రఘురామ, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, నా ఫోటోలతో కూడిన బ్యానర్లు కట్టారని వినోద్ కుమార్ ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని విచారించి రాజకీయ కక్షలు ప్రేరేపించేలా బ్యానర్లు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని గుడివాడ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వినోద్ కుమార్ తెలియజేశారు.



ఆదివారం ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ మణిపాల్సూపర్ సూపర్ స్పెషలిటీ విజయవాడ బృందంచే ఉచితంగా బి.పీ, ఇ.సి.జి., 2డి ఇసిఓ గుండె పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం కీ ముఖ్య అతిధులు పర్వతనేని చంద్రశేఖరావు, లోయ ఈశ్వర వెంకటేశ్వరావు (ఎలక్ట్ గవర్నర్ 2025) మహిళా వాకర్స్ కార్యవర్గ సభ్యులు అలాగే క్లబ్ ప్రెసిడెంట్ ఎం. దీవెన, సెక్రటరీ, వి. ప్రతిమ, ట్రజరర్, ఎం. కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :**

## ప్రపంచ స్థాయి కళానిధి అవార్డు సాధించిన డ్రాయింగ్ మాస్టర్ కిషోర్

**● మూడుసార్లు నేషనల్ అవార్డు పొందిన చేజర్ల హై స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ తోట కిషోర్ కుమార్**



**చేజర్ల,జనవరి 19 (వార్తాప్రభ) :** కోనసీమ చిత్రకళ పరిషత్ వారు అమలాపురంలో నిర్వహించిన 35వ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ లో చేజర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తున్న కుల్లూరు గ్రామస్తుడు కళామతల్లి ముద్దుబిడ్డ తోట కిషోర్ కుమార్ ఈ చిత్రకళా పోటీలో కళానిధి అవార్డును గెలుచుకున్నారు.గతంలో ఈయనకు మూడుసార్లు నేషనల్ అవార్డులు రావడం విశేషం.ఇప్పుడు ప్రపంచ స్థాయిలో అవార్డు అందుకోవడంతో తన బంధుమిత్రులు ప్రధానోపాధ్యా యురాలు తోటి సిబ్బంది. అందరూ సంతోషం వ్యక్తం చేశారు.ప్రపంచ స్థాయి అవార్డు మన తెలుగు వాడు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అని గ్రామస్తులు అభినందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188